## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్సీ, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

**96665 56646**



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నిజామాబాద్ కామారెడ్డి

శనివారం, డిసెంబర్ 20, 2025 పేజీలు: 5




- పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీ హవా
- సుమారు 170కు పైగా స్థానాల్లో కాంగ్రెస్ కైవాసం
- ఎమ్మెల్యే మదన్ మోహన్ చేస్తున్న అభివృద్ధిని చూసి హస్తం బాట పట్టిన ఓటర్లు

ఎల్లారెడ్డి, డిసెంబర్-19(ప్రజా జ్యోతి)

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఈనెల 11, 14వ తేదీలలో జరిగిన మొదటి, రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు మెజార్టీ స్థానాల్లో గెలుపొంది గ్రామాల్లో హస్తం హవాను చాటారు. మరి కొన్ని స్థానాల్లో ఏకగ్రీవమై స్థానాల్లోనూ అధికార పార్టీ అభ్యర్థులే అధికంగా ఉన్నారు. మిగిలిన స్థానాల ఫలితాల్లోనూ కాంగ్రెస్ 130 పైగా సర్పంచ్ అభ్యర్థులు గెలుపొందారు. మేజర్ గ్రామ పంచాయతీలతోపాటు అత్యధిక వార్డుల్లోనూ

-మిగతా 2లో..






### ఎల్లారెడ్డి నియోజకవర్గంలో..గ్రామాల్లో

# హస్తం హవా

### అప్రమత్తత ద్వారా విపత్తుల సమయంలో

# ప్రాణ నష్ట నివారణ

- ఈనెల 22 వ తేదీన విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ విజయవంతంగా నిర్వహించాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

2లో






# మా డబ్బులు మాకు ఇవ్వండి...

కామారెడ్డి (ప్రజాజ్యోతి):

తెలంగాణలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల కోసం బరిలోకి దిగిన అభ్యర్థులు ఎంతో ఖర్చు పెట్టారు. తమను గెలిపించాలని ఇంటింటికీ తిరిగి ఓటర్లను కోరారు. అంతేకాకుండా ఓటర్లను తమ వైపుకు తిప్పుకునేందుకు భారీగా డబ్బులు ఖర్చుపెట్టారు. అయితే ఈనెల 11న మొదటి విడత ఎన్నికలు జరుగగా.. అదే రోజు ఫలితాలు వచ్చేశాయి.

-మిగతా 2లో..

# ఎల్లారెడ్డి నియోజకవర్గంలో..గ్రామాల్లో హస్తం హవా

కాంగ్రెస్ అభ్యర్థులు సత్తా చాటారు. అక్కడక్కడ టిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులు కూడా గెలుపొందారు. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బలపరిచిన అభ్యర్థులు భారీ సంఖ్యలో గెలవడంతో గ్రామాల్లో హస్తం కార్యకర్తలు జోష్ లో ఉన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ సర్పంచ్ల ఆధ్వర్యంలో పల్లెలు మరింత ప్రగతి సాధించే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్, లింగంపేట్, గాంధారి, సదాశివనగర్, రామారెడ్డి, రాజంపేట్, తాడ్వాయి, హస్తం సర్పంచులు విజయం సాధించారు. కొన్నిచోట్ల స్వతంత్ర అభ్యర్థులు తమ గెలుపును కైవాసం చేసుకున్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో సుమారు 46 స్థానాలకు పైగా ఏకగ్రీవమైయ్యారు. ఈ ఏకగ్రీవమైన గ్రామ పంచాయతీలన్ని అధికార కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఇప్పటికే స్వతంత్ర అభ్యర్థులు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్నారు.

అదే జోష్ తో ప్రాదేశిక ఎన్నికలకు

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ పార్టీ అత్యధిక సర్పంచ్ స్థానాలను కైవాసం చేసుకోవడంతో అదే జోష్ తో ప్రాదేశిక ఎన్నికలకు ముందుకు వెళ్లేందుకు సమయత్తం అవుతున్నట్లు తెలుస్తోంది. సర్పంచ్ బరిలో నిలిచేందుకు ఆశపడి పార్టీల నుంచి మద్దతు లభించని వారు ఇప్పుడు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. ప్రాదేశిక ఎన్నికల ప్రక్రియ కొంతమేరకు ముందుకు సాగుతూ ఉండడంతో ఇప్పటినుంచి టికెట్ల కోసం తహతలాడుతున్నారు. ఈ మేరకు ఆశలు ఆయా పార్టీ నాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నట్లు జోరుగా వినిపిస్తున్నాయి. ఈసారి ఎలాగైనా అన్ని స్థానాలలో అన్ని మండలాలలో స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు హస్తం జెండాను ఎగురవేయాలని అధికార పార్టీ నాయకులకు దిశ నిర్దేశం చేస్తున్నారు.త

# అప్రమత్తత ద్వారా విపత్తుల సమయంలో ప్రాణ నష్ట నివారణ




కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 19. (ప్రజాజ్యోతి)

ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్తుల సమయంలో ప్రాణ నష్టాలను నివారించవచ్చునని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శుక్రవారం, ప్రకృతి విపత్తుల నిర్వహణకు సంబంధించి మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమ నిర్వహణ, వైపరీత్యాల నివారణ నిర్వహణ చర్యలపై సిఎస్ రామకృష్ణ రావు, జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటి) అధికారులతో కలిసి, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఈ నెల 22 న విపత్తుల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ లను ఆదేశించారు. ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్కర సమయాల్లో ప్రాణ నష్టాలు నిర్వహించడంతో పాటు, ఆస్తి నష్టాలు తగ్గించగలుతామని చెప్పారు. పరిస్థితులను అంచనా వేయగలిగితే నష్టాలను తగ్గించగలుగుతామని వివరించారు. వైపరీత్యాల సమయంలో సమాచార మార్పిడి అత్యంత కీలకమని అన్నారు. ఇందుకోసం అవసరమైన అన్ని సాధనాలు వినియోగించుకోవాలని స్పష్టం చేశారు. వైపరీత్యాల సమయంలో ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పని చేయాలని పేర్కొన్నారు. దాదాపు అన్ని శాఖలు సమన్వయంతో మెలగాలని తెలిపారు. వర్షపాతం, ప్రాజెక్టుల నీటిమట్టం, నీరు విడుదల, వంతెనలు, రోడ్ల స్థితి వంటి అంశాల రియల్ టైమ్ సమాచారం ప్రజలకు చేరవేయాలని చెప్పారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు అవసరమగు అన్ని సేవల టోల్ ఫ్రీ నంబర్ల సమాచారం ప్రజలందరికీ తెలిసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, వైద్య సేవలు అనేవి వైపరీత్యాల సమయంలో అత్యంత కీలకమని అన్నారు.రాష్ట్రంలోని ఎస్డిఆర్ఎఫ్ బృందాలకు ఎన్డిఆర్ఎఫ్ బృందాలు సహకారం అందిస్తాయని తెలిపారు. అవసరమైతే అత్యవసర సమయాల్లో హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవచ్చు అని అన్నారు.పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ అధికారులు విపత్తు నివారణ చర్యలపై పలు అంశాలను కూలంకషంగా చర్చించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, జిల్లాల్లో విపత్తుల నిర్వహణకు అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని అన్నారు. ఈ నెల 22 న విపత్తు నిర్వహణపై మాక్ ఎక్సర్సైజ్ విజయవంతంగా నిర్వహిస్తామని అన్నారు. ప్రజలకు విపత్తుల సమయంలో రక్షణ పొందేలా అవగాహన కార్యక్రమాలు కల్పించామని చెప్పారు. గత వర్షాకాలం జిల్లాలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు కురిసి, వరదలు సంభవించాయని తెలిపారు. ముందస్తు అప్రమత్తత, స్పష్టమైన ప్రణాళికలు, విపత్తుల అంచనా, ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాల సమన్వయ చర్యలు, అధికార యంత్రాంగం, ప్రజల సహకారం తో ఎటువంటి నష్టాలు లేకుండా వరదలను ఎదుర్కొన్నామని వివరించారు. మున్ముందు కూడా ఎటువంటి నష్టాలు కలుగకుండా సిద్ధంగా ఉన్నామని అన్నారు. కామారెడ్డి జీఆర్ కాలనీ మరియు కామారెడ్డి పెద్ద చెరువులో ప్రత్యక్షంగా నిర్వహించనున్నట్లు తెలియజేశారు. సంబంధిత అన్ని శాఖలు పూర్తి స్థాయిలో పాల్గొని, సమన్వయంతో వ్యాయామాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు .

# మా డబ్బులు ఇచ్చేయండి.

ఎన్నికల్లో గెలుస్తామనే ఆశతో.. పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు పెట్టినప్పటికీ కొందరు అభ్యర్థులు మాత్రం ఎన్నికల్లో ఓటమిని చవిచూశారు.

దీంతో ఓటమిపాలైన అభ్యర్థులు కన్నీరు పెట్టుకుంటున్న పరిస్థితి. చివరకు ఎన్నికల్లో ఖర్చు పెట్టిన డబ్బులను తమకు తిరిగి ఇచ్చేయాలంటూ ప్రాధేయపడుతున్నారు. గ్రామంలో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి ఇంటింటికీ తిరుగుతూ.. ఎన్నికల్లో ఓడిపోయానని ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని గ్రామస్తులను కోరుతున్నాడు. అయితే ప్రజలు మాత్రం అతడికే ఓటు వేసినట్లు చెబుతున్నారు. దీంతో ఓట్లు వేశామని చెబుతున్న ఓటర్లను దేవుడిపై ప్రమాణం చేయించుకుంటున్నాడు సదరు సర్పంచ్ అభ్యర్థి. మరికొన్ని గ్రామాల్లో కూడా ఓడిపోయిన అభ్యర్థులు ఇలానే తమ డబ్బులు తమకు ఇవ్వాలని ఓటర్లను కోరుతున్నట్లు తెలుస్తోంది. డబ్బులు ఇవ్వకపోతే చచ్చిపోతామంటూ ఓడిపోయిన అభ్యర్థులు బెదిరిస్తున్నట్లు సమాచారం.

# మావోయిస్టు పార్టీకి ఎదురుదెబ్బ

కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 19. (ప్రజాజ్యోతి)



మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సుమారు 40 మంది మావోయిస్టులు శుక్రవారం రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర స్థాయి కీలక నేతలు ఉండగా, కొందరు ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారిగా అధికారులు తెలిపారు. ఈ పరిణామం మావోయిస్టు ఉద్యమాన్ని తీవ్రంగా బలహీనపరిచిందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

ఈ సందర్భంగా లొంగిపోయిన మావోయిస్టులను మీడియా ముందుకు తీసుకువచ్చి, వారు ఎందుకు ఆయుధాలు వదిలి బయటకు వచ్చారన్న అంశాలను వివరించనున్నారు.

‘ఆపరేషన్ కగార్’తో మావోయిస్టులపై ఉక్కుపాదం

మావోయిస్టులపై కేంద్ర ప్రభుత్వం ‘ఆపరేషన్ కగార్’ పేరుతో కఠిన చర్యలు చేపడుతున్న విషయం తెలిసిందే. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టుల ఉనికిని పూర్తిగా తొలగిస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇప్పటికే ప్రకటించారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా జరిగిన ఎన్‌కౌంటర్లలో హిడ్మా, చలపతి, బస్వరాజ్, గణేశ్ వంటి అనేక మంది అగ్ర నేతలు మృతి చెందడం మావోయిస్టు సంస్థకు భారీ నష్టంగా మారింది.

అడవులను వీడి జనజీవనంలోకి మావోయిస్టులు

అగ్ర నాయకత్వం కోల్పోవడంతో మావోయిస్టు పార్టీ భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొంది. ఈ పరిస్థితుల్లో చాలా మంది క్యాడర్ అడవులను విడిచిపెట్టి సాధారణ జీవితంలోకి రావడానికి ముందుకు వస్తున్నారు. తాజాగా ఒకేసారి ఇంత పెద్ద సంఖ్యలో లొంగుబాటు జరగడం మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బగా భావిస్తున్నారు



# ఉపాధి హామీ చట్టాన్ని పథకంగా మార్చడం దుర్మార్గమైన చర్య

### సిపిఎం ఎల్లారెడ్డి ఏరియా కార్యదర్శి మోతి రామ్ నాయక్




**గాంధారి, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి)**

ఉపాధి హామీ చట్టాన్ని పథకంగా మార్చడం పేదలు, కూలీలు, అట్టడుగు వర్గాలపై బీజేపీ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమైన చర్యగా సీపీఐ(ఎం) ఎల్లారెడ్డి ఏరియా కార్యదర్శి మోతి రామ్ నాయక్ తీవ్రంగా విమర్శించారు. వలసలను అరికట్టాలనే ఉద్దేశంతో యూపీఏ వన్ ప్రభుత్వం ఉపాధి హామీని 100 రోజుల పని దినాలతో ఒక చట్టంగా రూపొందించిందని గుర్తు చేశారు. ఆ సమయంలో ఎర్రజెండా పార్టీల మద్దతుతో ఈ చట్టం సమర్థవంతంగా అమలులోకి వచ్చిందన్నారు. అయితే ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం పేదలపై కక్ష కట్టి, ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసి కేవలం ఒక పథకంగా మార్చే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఆదాని, అంబానీ వంటి కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయల రుణాలు మాఫీ చేస్తూ, పేదలు, కూలీలపై మాత్రం భారాలు మోపే ప్రభుత్వ విధానాలు ప్రజా వ్యతిరేకమని విమర్శించారు. ఇటువంటి ప్రభుత్వం దేశానికి అవసరమా అని ప్రజలు ఆలోచించాల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు. అందుకే ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తోందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవడం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో దేశవ్యాప్త పోరాటానికి పిలుపునిస్తున్నామని తెలిపారు. పేదలు, కూలీలు, అట్టడుగు వర్గాలు, వృత్తిదారులు ఈ పోరాటంలో కలిసికట్టుగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. పేదల పక్షాన నిలిచే పార్టీలకు రాబోయే ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని కోరారు. రేపు మండల స్థాయి, జిల్లా స్థాయిలో నిర్వహించనున్న ఉద్యమాల్లో యువకులు, మేధావులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉపాధి హామీని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ప్రకాష్ నాయక్, మాన్సింగ్ నాయక్, శంకర్ నాయక్, చందర్ నాయక్, హేమాబాయి తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో కూలీలు హాజరయ్యారు.

# ఎమ్మెల్యే మదన్ మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు






**గాంధారి, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇటీవల ఎన్నికల్లో గెలుపొందిన ప్రజాప్రతినిధులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ పల్లి, మాధవపల్లి, గాంధారి టౌన్, బీర్మల్ తండా, చద్మల్ తండా, గుర్జల్ తండా తదితర గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అహర్నిశలు కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు ప్రజల తీర్పుతో నేడు గౌరవం దక్కడం ఎంతో సంతోషకరమని తెలిపారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన కార్యకర్తలు సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులుగా ప్రజాసేవ చేసే అవకాశం పొందడం గర్వకారణమన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు నేడు గుర్తింపు, గౌరవం లభించిందని పేర్కొన్నారు. కార్యకర్తలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ తమను ప్రజాప్రతినిధులుగా నిలబెట్టి గెలుపు సాధించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి గ్రామంలో ఎమ్మెల్యే చొరవతో చేపట్టిన అభివృద్ధి పనులు, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థ అమలే తమ విజయానికి ప్రధాన కారణమని వారు తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు.

# మండల అధికారులను కలిసిన జనగామ నూతన సర్పంచ్, ఉప సర్పంచ్

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి డిసెంబర్ 19**

బీబీపేట్ మండలంలోని జనగామ గ్రామానికి చెందిన నూతన సర్పంచ్ మట్ట శ్రీనివాస్ ఉప సర్పంచ్ పాత స్వామి శుక్రవారం మండల అధికారులను కలిశారు. కామారెడ్డి డివిజన్లో ఈనెల 11న జరిగిన స్థానిక ఎన్నికల్లో జనగామ గ్రామం నుండి మట్ట శ్రీనివాస్ సర్పంచ్ గా పాత స్వామి ఉపసర్పంచ్ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు బిబిపేట మండలంలోని మండల రెవెన్యూ అధికారి గంగాసాగర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమణారెడ్డి, మండల అభివృద్ధి అధికారి పూర్ణచంద్రోదయ కుమార్, ఎస్ఐ కొండ విజయ్ లను కలిసి శాలువా కప్పి వారిని సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామ అభివృద్ధికి సహకరించాలని, మా గ్రామస్తుల సమస్యలు ఏవైనా ఉంటే సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు. సర్పంచ్ ఉప సర్పంచ్ తో పాటు బీబీపేట మండల మాజీ వైస్ ఎంపీపీ రవీందర్ రెడ్డి ఉన్నారు.





# విద్యుత్ఘాతంతో మరణించిన వ్యక్తి కుటుంబానికి నష్టపరిహారం అందజేత



**దోమకొండ డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి)**

నర్సన్నపల్లి గ్రామానికి చెందిన చిదుర రాజారెడ్డి జంగంపల్లిలో విద్యుత్ఘాతంతో మరణించాడు విద్యుత్ శాఖ తరుపున నష్టపరిహారం ఐదు లక్షల రూపాయలను డీఈఓ సుదర్శన్ రెడ్డి దోమకొండ సబ్ డివిజన్ కార్యాలయంలో కుటుంబ సభ్యులకు అందించారు

# ఇస్రోజీవాడి లో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులను సన్మానించిన కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్



**కామారెడ్డి రూరల్ డిసెంబర్ 19 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ అభ్యర్థులుగా గెలుపొందిన అభ్యర్థులను కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఇస్రోజీవాడి సర్పంచ్ చిందం మల్లేష్ ఉప సర్పంచ్ సిద్ధం స్వామి కను కంటి లక్ష్మి కొత్త బాలమణి బుజ్జి గాండ్ల శ్రీనివాస్ కొత్త రాజు నరాల రవీందర్ రెడ్డి బాల మల్లు గంగయ్య గాండ్ల రమేష్ డైరెక్టర్ పోచయ్య కొత్త సురేష్ కొత్త మమత ఎంకపల్లి మహిపాల్ పద్మా రెడ్డి దుబ్బాక నర్సింలు కొత్త శంకర్ బాలచందర్ సుదర్శన్ ప్రవీణ్ రవి రవీందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## గాంధారిలో ఘనంగా ఎస్‌బీఐ బ్యాంకు శాఖ ప్రారంభం

**గాంధారి, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలోని గాంధారి గ్రామంలో శుక్రవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) నూతన బ్యాంకు శాఖను ఘనంగా ప్రారంభించారు. గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత సులభంగా, వేగంగా అందించాలనే లక్ష్యంతో ఈ శాఖను ఏర్పాటు చేసినట్లు బ్యాంకు అధికారులు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు %–% రీజినల్ మేనేజర్, త్రివేణి %–% బ్రాంచ్ మేనేజర్, మారుతి %–% చీఫ్ మేనేజర్ (ఆపరేషన్స్), ప్రసాద్ %–% చీఫ్ మేనేజర్ (డిపాజిట్స్), ప్రవీణ్ %–% చీఫ్ మేనేజర్ (క్రెడిట్), రాజేష్ %–% చీఫ్ మేనేజర్, రాజేశ్వర్ %–% వైస్ ప్రెసిడెంట్, నరేందర్, సునీల్ తదితరులు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఎస్‌బీఐ సేవలు విస్తరించడం వల్ల రైతులు, చిన్న వ్యాపారులు, మహిళా స్వయం సహాయక సంఘాలు, యువతకు రుణాలు, పొదుపు ఖాతాలు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు మరింత అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. దీని ద్వారా గాంధారి గ్రామం తో పాటు పరిసర ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి గణనీయమైన మేలు జరుగుతుందని తెలిపారు. ఇకపై బ్యాంకింగ్ అవసరాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానికంగానే అన్ని సేవలు పొందే అవకాశం కలుగుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నూతన బ్యాంకు శాఖ ప్రారంభం గ్రామ అభివృద్ధిలో ఒక కీలక ముందడుగుగా వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గాంధారి మండలంలో అటవీ మంటల నివారణపై అవగాహన కార్యక్రమం











**గాంధారి, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని పోతంగల్ సెక్షన్, ముదేల్లి సెక్షన్ పరిధిలో గురువారం, శుక్రవారం రెండు రోజుల పాటు అటవీ మంటల నివారణ, పోడు వ్యవసాయం నియంత్రణ, వన్యప్రాణుల సంరక్షణపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం పోతంగల్ కుర్దు, పోతంగల్ కలాన్, మొండిసడాక్, నర్సాపూర్, గుడివెనుక తాండ, మేడిపల్లి, రాంపూర్ గడ్డ గ్రామాల్లో నిర్వహించగా, సెక్షన్ అధికారి సునీత పాల్గొని గ్రామస్తులకు, రైతులకు అటవీ సంరక్షణకు సంబంధించిన కీలక సూచనలు అందించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ, వేసవికాలంలో అటవీ మంటలు చెలరేగితే అటవీ సంపదతో పాటు వన్యప్రాణులు తీవ్ర నష్టానికి గురవుతాయని తెలిపారు. పొలాల శుభ్రత కోసం అగ్ని ఉపయోగించడం వలన మంటలు అటవీ ప్రాంతాలకు వ్యాపించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అటవీ మంటలను నివారించడంలో గ్రామస్తుల సహకారం ఎంతో కీలకమని, మంటలు గుర్తించిన వెంటనే అటవీ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. పోడు వ్యవసాయం వల్ల అటవీ విస్తీర్ణం తగ్గిపోతుందని, దీని కారణంగా వన్యప్రాణుల నివాస ప్రాంతాలు దెబ్బతింటాయని తెలిపారు. అటవీ ప్రాంతాలను అక్రమంగా ఆక్రమించడం చట్ట విరుద్ధమని, అటవీ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదే సమయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రత్యామ్నాయ జీవనోపాధి మార్గాలు అన్వేషించాలని రైతులకు సూచించారు. వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న ఆమె, అడవుల్లో నివసించే జంతువులను వేటాడడం, వాటి నివాసాలను ధ్వంసం చేయడం నేరమని తెలిపారు. వన్యప్రాణులతో సంబంధించి ఏవైనా సమస్యలు ఎదురైతే అటవీ శాఖకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు సుష్మిత, హన్మాండ్లు, శ్రీకాంత్ పాల్గొని అటవీ శాఖ చేపడుతున్న రక్షణ చర్యలపై వివరించారు. అలాగే గ్రామస్తులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. అటవీ సంపద పరిరక్షణ ద్వారా పర్యావరణ సమతుల్యత కాపాడవచ్చని, భవిష్యత్ తరాల కోసం అడవులను రక్షించాల్సిన అవసరం ఉందని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

# కామారెడ్డిలో నిరసన వ్యక్తం చేసిన భీమ రంగ సంస్థ

**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 19 ప్రజాజ్యోతి**

బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్ డి ఐ పరిమితిని 100 శాతానికి పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల అఖిల భారత జీవిత బీమా ఉద్యోగుల సంఘం ఏ ఐ ఐ ఈ ఏ సభ్యులు మరియు క్లాస్ వన్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. నేడు కామారెడ్డి శాఖ ఎల్ ఐ సీ కార్యాలయంలో భోజన విరామ సమయమునందు ఐ సి యూ ఈ బీమా రంగ ఉద్యోగుల సంఘం, కామారెడ్డి తరపున వారు నిరసన ప్రదర్శన జరిపారు. ఈ కార్యక్రమంలో 100% విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానిస్తున్న ప్రభుత్వ నిర్ణయం వల్ల కలిగే ముప్పులను నేతలు వివరించారు.

ప్రధానాంశాలు:

విఫలమైన ఎఫ్‌డీఐ నమూనా: 2000 సంవత్సరంలో బీమా వ్యాప్తి 3% ఉండగా, ఎఫ్‌డీఐని విడతలవారీగా 74%కి పెంచినా ప్రస్తుతం అది 3.5% వద్దే ఉంది. పెట్టుబడులు పెరిగితే బీమా వ్యాప్తి పెరుగుతుందనే వాదన అబద్ధమని తేలిపోయింది.

ప్రజల పొదుపుపై విదేశీ పెత్తనం: 100% ఎఫ్‌డీఐ వల్ల భారతీయులు కష్టపడి దాచుకున్న సేవింగ్స్‌పై విదేశీ కంపెనీలకు పూర్తి నియంత్రణ లభిస్తుంది. ఇది దేశ ఆర్థిక సార్వభౌమాధికారానికి ప్రమాదకరం.

లి లాభమే పరమావధి: విదేశీ సంస్థలు కేవలం కార్పొరేట్ లాభాల కోసమే పనిచేస్తాయి తప్ప, పేద మరియు మధ్యతరగతి ప్రజల భద్రతను పట్టించుకోవు.



డిమాండ్: బీమా రంగం ప్రజల కొనుగోలు శక్తిపై ఆధారపడి ఉంటుంది కానీ విదేశీ నిధులతో కాదు. ఈ దేశ వ్యతిరేక విధానాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయాలని సంఘం అధ్యక్షులు కా. ఎన్.రమేష్ డిమాండ్ చేసారు. ప్రజల భవిష్యత్తును తాకట్టు పెట్టే ఈ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని ఈ సందర్భంగా కామారెడ్డి బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి కా. నాగేశ్వరరావు గారు పిలుపునిచ్చారు. నిరసన కార్యక్రమంలో కామారెడ్డి శాఖకు చెందిన కా. నర్సింలు, కా. భరత్, కా. దామోదర్, కా. రాములు, కా. నవితేజ, కా. విజయ్ కుమార్, కా. ఆశిష్ కుమార్, కా. నయీముద్దీన్, మరియు క్లాస్ వన్ ఆఫీసర్స్ డి. శ్రీనివాసరావు, బి.అనర్ధన్, వి.విద్యాసాగర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా అదృశ్యం

ఎల్లారెడ్డి, డిసెంబర్-19(ప్రజా జ్యోతి) మహిళా అదృశ్యం అయినా ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై మహేష్ తెలిపిన వివరాల ప్రకారంఎల్లారెడ్డి మండలం సోమార్ పేట్ రోడ్డు వద్ద గల డబుల్ బెడ్ రూమ్ కాలనీకి చెందిన హరిత భార్యాభర్తల మధ్య గత కొన్ని రోజుల నుండి చిన్న చిన్న విషయాలకు గొడవలు జరుగుతుండేదాని, ఈ నెల18వ తేదీ ఉదయం పూట ఇరువురు భార్యాభర్తలు ఏదో చిన్న విషయం గొడవపడినారు. అదే రోజు హరిత బయటకు వెళ్లి వస్తానని ఇంట్లో నుంచి వెళ్లి సాయంత్రం అయినా కూడా ఇంటికి తిరిగి రాలేదని, తనకోసం ఎక్కడ వెతికిన తన ఆచూకీ దొరకకపోవడంతో ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో హరిత భర్త ఆయన అనిల్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎల్లారెడ్డి పోలీసులు తెలిపారు.



# ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసిన నూతన సర్పంచ్



**బీబీపేట్ మండల ప్రజా జ్యోతి డిసెంబర్ 19**

బీబీపేట మండలంలో గల యాడవరం గ్రామంలో రెండవ దశ ఇందిరమ్మ ఇళ్లకు నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ గొబ్బూరి సుధారాణి మరియు గ్రామ సెక్రెటరీ భరత్ మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు లింగం కలిసి ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోయడం జరిగింది. ఈ సందర్భంగా సెక్రటరీ భారత్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సకాలంలో ఇల్లు నిర్మించుకోవాలని మరియు ప్రభుత్వం సూచించిన కొలతలు ప్రకారం నిర్మించుకోవాలని సెక్రటరీ భరత్ తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ గొబ్బూరి సుధారాణి, సెక్రటరీ భరత్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు లింగం మరియు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి బంద్




**ఎల్లారెడ్డి డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి )**

ఎల్లారెడ్డి మండలంలోని సోమార్ పేట్ గ్రామంలో జరిగిన ఘటనపై బాధ్యులైన వ్యక్తులతో పాటు దాడికి ప్రేరేపించిన వ్యక్తులపై కేసు నమోదు చేయాలని శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణంలో అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థి బిట్ల బాలరాజ్ ఇంటి పై ట్రాక్టర్ తో దాడి చేసిన ఘటనలో నిందితులపై కేసులు నమోదు చేయాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో బంద్ కు పిలుపునిచ్చారు. వ్యాపార సముదాలతో పాటు ప్రైవేట్ విద్యాసముతో స్వచ్ఛందంగా బందు పాటించారు. ఈ సందర్భంగా అఖిలపక్షం మాజీ ఎంపీ బీబీ పాటిల్ మాట్లాడుతూ... ఎల్లారెడ్డి మండలంలోని సోమార్పేట్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికలు జరిగిన తర్వాత రోజున నూతనంగా ఎన్నికైన ఆ గ్రామ సర్పంచ్ కురుమ పాపయ్య తమ్ముడు కురుమ చిరంజీవి ఉద్దేశపూర్వకంగా సర్పంచ్ గా ఓడిపోయిన అభ్యర్థి బిట్ల బాల్ రాజు కుటుంబ సభ్యులపై ట్రాక్టర్ తో ఢీకొట్టిన ఘటనలో ప్రేరేపించిన వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు సోమార్ పేట్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


## ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

**ఎల్లారెడ్డి, డిసెంబర్ -19 (ప్రజా జ్యోతి )**

పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన పాలకవర్గం ప్రజలకు జవాబుదారీగా ఉండాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలో ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు శుక్రవారం హైదరాబాద్లోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం గెలుపొందిన నూతన సర్పంచ్లకు ఎమ్మెల్యే శాలులతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని అన్నారు. ప్రజల ఆశాలకు అనుగుణంగా పనిచేసే బ్రాహ్మణ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు ప్రజలు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ గ్రామాల్లో సర్వతోముఖభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనం




## ప్రత్యేక శ్రద్ధ పెట్టిన వినయ్ రెడ్డి

**ఆర్మూర్,డిసెంబర్19(ప్రజాజ్యోతి)**

ఆర్మూర్ నియోజకవర్గంలో జరిగిన స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధికముగా స్థానాలను గెల్చుకుంది మొత్తం సర్పంచ్ స్థానాలు 86కాగా అందులో కాంగ్రెస్ 60 స్థానాలను గెల్చుకుంది బీజేపీ 12 స్థానాలను గెల్చుకోగా బి ఆర్ ఎస్ 7 స్వతంత్రులు 7 గెలుపొందారు.ఆర్మూర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పొద్దుటూరి వినయ్ రెడ్డి,ప్రత్యేక ప్రణాళిక పెట్టుకొని అత్యధికముగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థు లను గెల్పించారు. గ్రామమాలలో ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థు లకు ఓటు వేయాలని గ్రామాల అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్తులను సర్పంచ్ గా గెల్పించండి అని గ్రామ గ్రామ నా ఆర్మూర్ నియోజకవర్గం మొత్తం తిరిగి అభ్యర్థుల తరపున ప్రచారం చేసారు కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి




రెండు సంవంత్సరాలు అవుతుందని ఎన్నో సక్షేమ పథకాలు ప్రజలకు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అయన ప్రచారం చేశారు.ప్రజా పాలనా అంటే కాంగ్రెస్ పార్టీ డే అని అధికారం లోకి వచ్చి రెండు సంత్సరాలలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని ఇందిరమ్మ గృహాలు ప్రతి గ్రామం లో ఇచ్చామని ప్రచారంలో అయన అన్నారు.అత్యధికముగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెల్పించినందుకు ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు యువత కు కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాను ఇంకా రాబోవు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ను గెల్పించాలని అయన కోరారు.

## గాంధారి నూతన సర్పంచ్ మమ్మాయి రేణుక -సంజీవ్ యాదవ్‌కు ఘన సన్మానం



**గాంధారి, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి)**

గాంధారి గ్రామ నూతన సర్పంచ్‌గా గెలుపొందిన మమ్మాయి రేణుక సంజీవ్ యాదవ్‌ను శుక్రవారం పద్మశాలి, యాదవ్, విశ్వబ్రాహ్మణ, మేస్త్రీలు సహా వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కుల సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు నూతన సర్పంచ్‌ను శాలువాలు, పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ఆమె ముందుకు రావడం అభినందనీయమని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుని సమిష్టిగా అభివృద్ధి దిశగా పనిచేయాలని ఆకాంక్షించారు.సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న గాంధారి మాజీ జడ్పీటీసీ తానాజీ రావు మాట్లాడుతూ, గ్రామ పాలనలో సర్పంచ్ పాత్ర ఎంతో కీలకమని, ప్రజల సహకారంతో గాంధారి అభివృద్ధి మరింత వేగవంతం కావాలని ఆకాంక్షించారు. సొసైటీ ఛైర్మన్ పెద్దబూరి సాయికుమార్, మాజీ ఎంపీటీసీ పత్తి శ్రీను కూడా నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మమ్మాయి రేణుక సంజీవ్ యాదవ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచిన ప్రజలందరికీ కృతజ్ఞతలు



తెలిపారు. కుల, మత భేదాలు లేకుండా అందరినీ కలుపుకుని గ్రామ అభివృద్ధికి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రాథమిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం, తాగునీరు, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుల సంఘాల నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాలొని నూతన సర్పంచ్‌కు శుబాకాంకలు తెలిపారు.



## భద్రాచల రామాలయానికి భక్తుల పాదయాత్ర.

**నాగిరెడ్డిపేట్, డిసెంబర్ 19(ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లా దెగుల్ వాడి శ్రీరామ సేవాసమితి ఆధ్వర్యంలో గ్రామం నుంచి భద్రాచలం వరకు రామభక్తులు గురువారం పాదయాత్రగా బయలుదేరారు.శుక్రవారం సాయంత్రం పాదయాత్రగా నాగిరెడ్డిపేట్ మండలం చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము లోక కళ్యాణార్థం ప్రజలందరూ భద్రాద్రి రామచంద్రుని కృపాకటాక్షాలతో పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలనే కోరుతూ ఈ పాదయాత్ర చేస్తున్నామని, ప్రతి సంవత్సరం గ్రామలోని శ్రీ రామ సేవాసమితి ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఈ పాదయాత్ర చేపడుతున్నామని,ఈ సంవత్సరం గ్రామం నుండి 12 మంది సభ్యులు వెళుతున్నామని ప్రతి రోజు 50 కిలోమీటర్ల దూరం వరకు పాదయాత్ర చేసి ఈనెల 29 వరకు భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయానికి చేరుకుంటామని వారు తెలిపారు.ఈ పాదయాత్రలో శ్రీ రామ భక్తులు అంబాదాస్ చారి,జ్ఞానేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, నర్సింలు,శివకుమార్, శ్రీనివాస్,గాల్ రెడ్డి,నర్సింలు తరుణ్, వెంకట్, రాజారెడ్డి,శివారెడ్డి ఉన్నారు.



## నారాయణ రెడ్డి మృతి..కుటుంబాన్ని పరమార్శించిన నాయకులు



**గాంధారి, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని చెన్నాపూర్ మాజీ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి తాతయ్య నారాయణ రెడ్డి నిన్న రాత్రి అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలిసిన వెంటనే పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గాంధారి మాజీ జడ్పీటీసీ తానాజీ రావు, గాంధారి సర్పంచ్ సంజీవ్ యాదవ్, ముదేల్లి సర్పంచ్ లక్ష్మణ్, చెన్నాపూర్ సర్పంచ్ నాగయ్య, మాజీ సర్పంచులు మల్లెబోయిన నారాయణ, సతీష్ రావు, కాశయ్య, మాజీ వైస్ చైర్మన్ రెడ్డి రాజులు, మాజీ ఉపసర్పంచ్ కొమ్ముల రమేష్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ముస్తఫా, మాజీ డైరెక్టర్ సాయిలు, నాయకులు శ్రీకాంత్, తిరుపతి, ఖలీమ్ తదితరులు పాల్గొన్నారు.నేతలు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని తెలియజేశారు. నారాయణ రెడ్డి మరణం గ్రామానికి తీరని లోటని వారు పేర్కొంటూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులు ఈ దుఃఖాన్ని అధిగమించేలా భగవంతుడు ధైర్యం ప్రసాదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని నారాయణ రెడ్డికి చివరి నివాళులు అర్పించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### -ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్

**నాగిరెడ్డిపేట్,డిసెంబర్19(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండలంలో ఆయా గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ లబ్ధిదారులకు సూచించారు.శుక్రవారం మండలంలోని మాటూర్,మసాన్ పల్లి,తాండూర్,వెంకంపల్లి,అక్కంపల్లి గ్రామాల్లో సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్బంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఇండ్లు నిర్మాణంలో వేగం పెంచాలని అలాగే ప్రభుత్వం నిబంధన ప్రకారం ఇల్లు నిర్మాణం చేపట్టాలని లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిపై పంచాయితీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం విడతల వారీగా సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని, ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు .ఎంపీడీఓ వెంట మాటూర్ సర్పంచ్ బెస్త భాగ్యశ్రీ సతీష్,ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు ఉన్నారు.

